



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు 11


అభివృద్ధికి ప్రతీకగా శేరిలింగంపల్లిని

## తీర్చిదిద్దుతున్నాం

ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృాఎహకల్ప, మసీదు బండలో రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్, మిగతా 2లో

## మే 3న చలో బస్ భవన్

- పోరాటం చేద్దాం సమస్యలు పరిష్కరించుకుందాం
- కార్మికులపై అధికారుల వేధింపులు
- పని గంటల భారంతో అనారోగ్యం పాలవుతున్న కార్మికులు
- ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :క్షేత్రస్థాయిలో కార్మికుల సమన్యలు, ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలు, రిటైర్ అయిన కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో బస్ భవన్ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలనీ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి పిలుపునిచ్చారు. అడిషనల్ జనరల్ సెక్రటరీ డి గోపాల్ అధ్యక్షతన మే 3 న తలపెట్టినఛలో బస్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రేటర్ హైదరాబాద్ జోనల్ సన్నాహక జనరల్ బాడీ సమావేశం మిగతా 2లో



రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి

# అత్యంత ప్రాధాన్యత

రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో మహాత్మా జ్యోతిరావు పూలే బి.సి. గురుకుల ఇంటర్మీడియేట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభా పూలే గురుకులాల్లో చదివి,అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఇంటర్మీడియేట్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు శుభకాంక్షలను తెలియ జేశారు. విద్యార్థి సంఘం నాయకుడిగా మంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్‌లో ఇంకాక ఉన్నత స్థానాలకు ఏదగాలనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని,గ్రామీణ స్థాయిలో తల్లిదండ్రులకు చదువురాక వ్యవసాయం మిగతా 2లో




# మే 3న చలో బస్ భవన్

**మొదటి పేజి తరువాయి :** శనివారం ఐ.ఎన్.టియు.సి. నారాయణగూడ కార్యాలయంలో ఏర్పాటుచేయడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కార్మికుల సమస్యలపైన వేసిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రతి డిపోలో కార్మికుల పైన పని భారం పెంచడం, అధికారులు, సూపర్వైజర్లు కార్మికులను వేధింపులకు గురిచేయడం, కక్షసాధింపులకు పాల్పడడం, ఎం.వి. యాక్టును అతిక్రమించి 14 నుండి 16 గంటల డ్యూటీలు చేయించడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, అక్రమ సస్పెన్షన్, అక్రమ ట్రాన్సర్లు చేయడం, ఇ.పి.కె., కె.ఎం.పి.ఎల్. పెంచాలని డ్రైవర్, కండక్టర్లను వేధించడం, డబుల్ డ్యూటీ చేయాలని వత్తిడి చేయడం, డ్యూటీలో గాయపడిన వారికి హాస్పిటల్ లీవ్ ఇవ్వకుండా వేధించడం, లీవ్ ముందే పెట్టినా లీవు ఇవ్వకుండా గైర్హాజరు వేయడం, ప్రమోషన్లకు శాంక్షన్ ఇచ్చినా ప్రమోషన్లు ఇవ్వకుండా జూనియర్స్ తో ఓ.డి.లో పనిచేయించడం, సరియైన రన్నింగ్ టైం ఇవ్వకుండా నిత్యం కార్మికుల వేధిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారుల, సూపర్వైజర్ల వత్తిడిని తట్టుకోలేక డ్యూటీలోనే కొంతమంది మరణించడం వంటి అనేక ప్రధాన సమస్యలు ఉన్నాయని అన్నారు. అధికారులు తక్షణమే వేధింపులు ఆపాలి. పనిభారాలు తగ్గించాలి, కక్షసాధింపులు మానుకోవాలనీ ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మాస్టర్ స్కేల్ ఇవ్వాలి. లేనిచో వెంటనే 25% ఐ.ఆర్. ప్రకటించాలి. ఆర్.టి.సి.లో కార్మిక సంఘాలను అనుమతించాలి. ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలీనం చేసి అపాయింట్మెంట్ డేట్ ను ప్రకటించాలి. సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి. చనిపోయిన, మెడికల్ అన్ఫిట్ అయిన వారి పిల్లలకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలి. హైకోర్టు ఆదేశాలు అమలుచేస్తూ గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. ఆర్టీసి క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ పాలకమండలి ఎన్నికలు జరపాలి. విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి ఆర్టీసీనే కొనుగోలు చేసినచో సబ్సిడీ ఆర్.టి.సి.కి ఇవ్వాలి. మహాలక్ష్మి పథకం వలన కండక్టర్లు పడుతున్న ఇబ్బందులు తొలగించాలి. ప్రతి ఎనలైజర్ మిషన్ల లోపాల వలన నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలి. రిటైర్ అయినకార్మికులకు లీవ్ ఎన్ క్యాష్మెంట్ డబ్బులు చెల్లించాలి. 2017 వేతన సవరణ ఫిక్సేషన్ చేసి అరియర్స్ చెల్లించాలనే సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పై సమస్యల పరిష్కారానికి మే 3న తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమాన్ని కార్మికులంతా ఐక్యంగా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో జి.అబ్రహాం, వైస్ ఛైర్మన్, నగేష్ పటేల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, బి. యాదయ్య, కె.తిరుమల్ రెడ్డి, ఎన్.మోహన్రెడ్డి, కె. మనోహర్, జోనల్ కార్యదర్శి ఇ. వినాయక్ రెడ్డి తోపాటు గ్రేటర్ హైదరాబాద్ జోన్లో వివిధ డిపోల నుండి రవీందర్, దినేష్, వెంకటయ్య, లింగస్వామి, రమేష్, నారాయణ, ఎం.ఎం. రెడ్డి, వుతిన్, జి. గౌస్, పి. దశరత్, ఏ. లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత

**మొదటి పేజి తరువాయి :** చేసుకునే స్థాయినుంచి ఈ స్థాయికి కష్టపడి ఏదిగాంఅని ఆయన చెప్పారు. హార్డ్ వర్క్తోపాటు ఏక్కడ పోయిన గెలవాలి అంటే స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. ఏక్కడ తడబాటు లేకుండా చెప్పాల్సిందని,స్కిల్ ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చుఅని ఆయన తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించేలా తగిన ప్రణాళికలను ముందుకు తీసుకుపోతామన్నారు. 327 గురుకులాల్లో 700కిపైగా హాస్టల్ లలో ప్రభుత్వమే అబ్బురపడేలా గురుకులాల్లో ఫలితాలు వస్తుందనేలా సాధించాలన్నారు. గురుకులాల్లో అదనపు కరికులం యాక్టివిటీను సాధించాలని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ను తీసుకువస్తామన్నారు.

మే,10నుంచి జరిగే 150 దేశాలు పాల్గొంటున్న అందాల పోటీల ప్రారంభోత్సవానికి మీరందరికి తగిన ఆహ్వానిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ ప్రిన్సిపల సెక్రెటరి శ్రీధర్,టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి స్మితా సబర్వాల్, బి.సి. సంక్షేమ శాఖ కమీషన్ బాల మాయాదేవి,గురుకుల సెక్రెటరి సైదులు,బి.సి. సంక్షేమ శాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కశ్మీర్లోని పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రదాడుల దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, యుడబ్లాడిసి ఆధ్వర్యంలో ఉగ్రవాది దాడుల్లో మరణించిన టూరిస్టుల ఆత్మ శాంతి కై క్యాండిల్ ర్యాలీ నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ న్యూ అశోక్ నగర్ పార్సిగుట్ట నుండి పార్సిగుట్ట చౌరస్తా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వరకు టూరిస్టులపై ఉగ్రదాడుల దాడికి ఖండిస్తూ పహల్గాం వద్ద అమాయక పర్యాటకులు మరియు పౌరులపై రాష్ట్ర ప్రాయోజిత ఆటవిక దాడిని మేము తీవ్రంగా ఖండిస్తూ భారతదేశ సార్వభౌమత్వంపై జరిగిన దాడి, ఈ ప్రాంతంలో శాంతి మరియు సాధారణ స్థితికి తీసుకొస్తారని ఆశిస్తూ ఈ దుఃఖ క్షణంలో బాధితుల కుటుంబాలకు భారతదేశము మొత్తం అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్ మాదిగ, అర్బన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పిట్టల ఓం ప్రకాష్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రసమల్ల బాచి, నేతాజీ విద్యా సంస్థల కరస్పాండెంట్ కోట్ల నిరంజన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రఘు మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, బీజేవైఎం బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు లడ్డు, మణికంఠ ముదిరాజ్, సిరి, మధు వీరభద్ర, దప్పు సాయి తేజ, దప్పు అవంతిక, శివ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నీళ్లు నిజాంపేట్ కార్పొరేషన్కి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : గోదావరి నీళ్లు నిజాంపేట్ కార్పొరేషన్ కి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గత నాలుగు సంవత్సరాలుగా పలుమార్లు ఫిర్యాదులు ధర్నాలు చేసిన అధికారులు చర్యలు తీసుకోనందుకు నిరసన ధర్నా చేయడమే కాకుండా వాటర్ వర్క్ డీజిఎంకే ఫిర్యాదు చేయడం జరిగిందని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో వాటర్ వర్క్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ అవసరాలకి 45 ఎంఎల్డి అవసరమైతే 25 ఎంఎల్డి వరకు మాత్రమే త్రాగునీరును సప్లై చేస్తున్నారని అన్నారు. వారానికి ఒక్కసారి కూడా త్రాగునీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అసలే వేసవి కాలం నీటి ఎద్దడి తీవ్రతరం కావడం వల్ల కనీసం తాగునీరు కూడా దొరకని పరిస్థితి. ఈసమస్యని అధిగమించడానికి మున్సిపల్ కార్పొరేషన్, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి అధికారులు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తక్షణమే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్కి ప్రతిరోజు 13 ఎంజీడి తాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నందు రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గృహకల్ప సాయి నగర్, ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ తదితర మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉండే, ఈ ప్రాంతాల యందు తాగునీరు కనెక్షన్ ఉన్న వారంలో 15 రోజులకి ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా వస్తుందన్నారు. ఈ కాలనీల మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా కాంట్రాక్టర్లతో చేస్తున్నారు. దీనివల్ల బలహీన వర్గాలు ఉండే ఈ ప్రాంతంలో నీటి ఎద్దడిని, త్రాగునీరు సమస్య తీవ్రంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించే దిశగా, ప్రతిరోజు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే వచ్చే నెలలో వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, చందు, ఎల్ల స్వామి, హనుమయ్య, సుధాకర్ రెడ్డి, ప్రతాప్ ఇతర కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతీకగా శేరిలింగంపల్లిని తీర్చిదిద్దుతున్నాం



**మొదటి పేజి తరువాయి :**

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృఎద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలిం గంపల్లి డివిజన్ను ఆదర్శవం తంగా తీర్చిదిద్దేందుకు కృఎషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నియమాలు పాటించాలని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎస్సై శ్రీనివాసరావు సూచించారు. శనివారం హయత్ నగర్ డిపో 1 లో ట్రాఫిక్ నియమాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐలు శ్రీనివాసరావు, సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఎదుటివారిని గమనిస్తూ ప్రమాదాలకు కారణం కాకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం హయత్ నగర్ డిపో 1లో సంస్థ వీసీ అండ్ ఎండి సజ్జనార్ ఆదేశాలకు నిర్వహిస్తున్న 'గ్రాండ్ పీక్ సీజన్ ఛాలెంజ్-2025' ను డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి జూన్ 30 వరకు ఈ చాలెంజ్ కొనసాగుతుందని, ప్రతి ఉద్యోగి ప్రయాణికుల నుంచి ఇలాంటి ఫిర్యాదులు రాకుండా సమయపాలన పాటిస్తూ సంస్థకు ఆదాయం సమకూర్చే ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ సత్తయ్య, అరుణ, శ్రీనివాసరెడ్డి, అమరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ ట్రోప్స్ బార్కు నాకు
# ఎటువంటి సంబంధం లేదు

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న మాదాపూర్ ట్రోప్స్ బార్ కు నాకు ఎటువంటి సంబంధం లేదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కొందరు బి ఆర్ ఎస్, ఇతర నాయకులు కావాలనే నాపై రాజకీయ కక్ష తో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. 2024 లోనే ఆ బార్ లో నాకు ఉన్నా 5 శాతం షేర్స్ ను అమ్ముకోవడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి నాకు ఆ బార్ కు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఆ బార్ కు నాకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం అన్నారు...ఇకనైనా బి ఆర్ ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## మైండ్ స్పేస్ సోషల్ సోల్ ఫుల్ సౌండ్స్ క్రాఫ్ట్ కాక్టెయిల్ కల్చర్‌తో వైబ్ సెట్




హైదరాబాద్,మేజర్ న్యూస్: ఈ వారాంతంలో మైండ్స్పేస్ సోషల్ మ్యూజిక్, కమ్యూనిటీ, కాక్టెయిల్స్ ద్వారా కనెక్షన్ను సెలబ్రేట్ చేసుకునే రెండు బ్యాక్ టు బ్యాక్ అనుభవాలతో కల్చర్ డయల్ను తిప్పుతోంది. మీరు జామ్ చేయడానికి, వైబ్ చేయడానికి లేదా ప్రో వలె కదిలించడం నేర్చుకోవడానికి ఇక్కడ ఉన్నా, సోషల్ యొక్క వారాంతపు లైనప్ స్పిరిట్ ఎక్కువగా మరియు శక్తిని సులభంగా ఉంచడానికి రూపొందించబడింది. సోల్ జామ్ %-% ఒక కమ్యూనిటీ మ్యూజిక్ సెషన్ శనివారం, ఏప్రిల్ 26 ఎ సాయంత్రం 4:00 ఎ రాక్ గార్డెన్, మైండ్ స్పేస్ సోషల్. ధ్వని మరియు స్వీయ-వ్యక్తీకరణ యొక్క మాయాజాలాన్ని విశ్వసించే స్వేచ్ఛాయుత సమావేశం అయిన సోల్ జామ్ లో సంగీతం అర్థాన్ని కలిగించింది. ఇది కేవలం ఒక గిగ్ మాత్రమే కాదు - ఇది పాల్గొనడానికి, ప్రదర్శించడానికి మరియు భావసారూప్య సృజనాత్మకుల సాంగత్యంలో మీ లయను కనుగొనడానికి ఒక ఆహ్వానం. సోల్ ఓపెన్ మైక్ - ఉద్భవిస్తున్న స్వరాలు మరియు దాచిన రత్నాలు దృష్టిని ఆకర్షిస్తాయి. సోల్ సర్కిల్ - మైక్ నుండి నిజాయితీ సంభాషణలు మరియు నిజమైన కనెక్షన్లు. సోల్ జామింగ్ - మెరుగుదల, సహకారం మరియు ఆకస్మిక సామరస్యం.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆసిఫ్ ఖాన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం వేడుకల ముందు ఆ పార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆసిఫ్ ఖాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో కూకట్ పల్లి నుంచి తన ఆధ్వర్యంలో మరింత మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతారని అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో పాలు పంచుకోవాలని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మూసాపేట మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, సంజీవ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28-29న ఐపీఈ వార్షిక ఫైనాన్స్ కాన్ఫరెన్స్ 2025

### రిజిస్ట్రేషన్‌లకు ఆహ్వానం

హైదరాబాద్, మేజర్ న్యూస్: పబ్లిక్ ఎంటర్ప్రైజ్ ఇన్స్టిట్యూట్ (ఐపీఈ), హైదరాబాద్, దాని షామీర్పేట్ క్యాంపస్లో ఏప్రిల్ 28%-%29, 2025 తేదీలలో హైబ్రిడ్ మోడ్లో వార్షిక ఫైనాన్స్ కాన్ఫరెన్స్ 2025ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అకాడెమికియన్లు, పరిశోధకులు మరియు ఇండస్ట్రీ నిపుణులు ప్రధాన ఆర్థిక పోకడలను చర్చించడానికి ఒకచోట కలుస్తారు. ఐఐఎమ్లు, ఐఐటీలు మరియు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి 200కు పైగా పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయి. ఎంపికైన పత్రాలు ఆరు సాంకేతిక సెషన్లలో ప్రదర్శించబడతాయి. ఈ సెషన్లు కార్పొరేట్ ఫైనాన్స్, ఫైనాన్షియల్ మార్కెట్లు, ఫిన్టెక్ మరియు బ్యాంకింగ్ ఆవిష్కరణలు, బిహేవియరల్ ఫైనాన్స్, కార్పొరేట్ గవర్నెన్స్, సస్టైనబిలిటీ %ఒ% రెస్పాన్సిబుల్ ఫైనాన్స్ మరియు ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ %ఒ% లిటరసీ వంటి అంశాలను కవర్ చేస్తాయి. ఈ కాన్ఫరెన్స్లో ప్రముఖ నిపుణులు మరియు ఆలోచనా నాయకులు డైనమిక్ ప్యానెల్ చర్చలు మరియు జ్ఞాన-భాగస్వామ్య సెషన్లకు హాజరవుతారు. ప్రొఫెసర్ ఎన్.ఆర్. పారసురామన్ (ఫైనాన్స్ ప్రొఫెసర్ మరియు ఎస్డీఎమ్ఐఎమ్డీ యొక్క మాజీ డైరెక్టర్) చీఫ్ గెస్ట్గా ఉండి ఉద్ఘాటనా ఉపన్యాసం ఇస్తారు. ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి (ఐసిఎస్ఎస్ఆర్-ఎస్ఆర్సీ, హైదరాబాద్ హెూనరరీ డైరెక్టర్) గెస్ట్ ఆఫ్ హనర్గా పాల్గొంటారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాలకు డాక్టర్ పి. కళ్యాణి (9885463506)ని సంప్రదించండి.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ... తెలంగాణ భవిష్యత్తుకు దారి చూపే వేదిక

- సభ విజయవంతంలో ప్రతి కార్యకర్త భాగం కావాలి
- అక్బర్‌బాగ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నితీష్.

మలక్‌పే, మేజర్‌న్యూస్: వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ, సాధారణ సభ మాత్రమే కాదని, తెలంగాణ భవిష్యత్తుకు దారి చూపే వేదికని మలక్‌పేట్ కన్సల్‌టెన్సీ అక్బర్‌బాగ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నితీష్ పేర్కొన్నారు.

ఈ సభ విజయవంతంలో ప్రతి కార్యకర్త తన వంతు భాగస్వామ్యం అందించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సూర్యా పేపర్ విలేకరితో కలిసి చెప్పడం జరిగింది.

ఈ సభలో పార్టీ అధినేత కెసిఆర్ ప్రసంగించనున్నారని, ఆగమవుతున్న తెలంగాణను రక్షించుకొనేందుకు ప్రజలకు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని వివరించారు.

తెలంగాణ మాజీ హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ, మాజీ ఇంచార్జ్ అజాంఅలీ, ప్రస్తుత మలక్‌పేట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ తీగల అజీత్ రెడ్డి, అక్బర్‌బాగ్ డివిజన్ ప్రెసిడెంట్ జగన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, లీడర్లు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు వేలమంది ఈ రోజు (27న) జరిగే సభకు అక్బర్బాగ్ నుంచి హాజరవుతరని నితీష్ తెలిపారు.



## ప్రజల పక్షాన నిలిచి ధిక్కార స్వరం వినిపించిన 'రేవనాలు' కవి పుష్పగిరి!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః వ్యంగం సెటైర్‌తో కూడిన విమర్శకు అచ్చమైన తెలంగాణ పదం 'రేవనాలు'ఈ పదాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉపయోగిస్తారు.విశ్వనాథుల పుష్పగిరి దిగంబర కవిత్వప్రక్రియలో నడుస్తున్న కవి. విప్లవ ,అభ్యుదయ కవిత్వానికి స్ఫూర్తినిచ్చిన దిగంబర కవిత్వ ప్రక్రియలో' రేవనాలు' కవిత్వాన్ని తీసుకువచ్చారు కవి పుష్పగిరి16కవితలు 35పేజీల చిరుపుస్తకం ఇది. . ఈ పుస్తకావిష్కరణ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. 16నెలల కాంగ్రెస్‌ప్రభుత్వం సీఎం రేవంత్ పాలనపై ధర్మాగ్రహంగా,' కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమైనాయి?'- అంటూ ప్రశ్నిస్తూ వాటి అమలును తక్షణమే చేయాలని కోరుతూ ఈ రచన సాగింది. డా.అంబటిసురేంద్రరాజు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.కవులు ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వపాలనను ప్రజలకోసం ఉండేలా పాలకులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరారు.విప్లవ, అభ్యుదయ, మహిళా,ధళిత అస్తిత్వవాదం,తెలంగాణ వాదం ...ఇలా కవిత్వం సాగిందని, ఇప్పుడు బీసీ వాదం ముందుకు వచ్చిందని, అన్నింట్లోనే అసలైన కవిత్వం,కవులు తక్కువ అని విమర్శించారు,సాంస్కృతిక విధానం మన తెలంగాణ ప్రజాకళలను పరిరక్షించేలా ఉండాలని సూచించారు. ఫార్మా సిటీ బాధిత రైతు, సహజ కవి నారాయణదాసు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.భూతల్లిని రక్షించుకోవాలని ఫార్మసిటీ,ఫ్యూచర్ సిటీ పేరుతో పేద రైతుల భూములను ప్రభుత్వం తీసుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేసారు.మోహన్ బైరాగి, ఇంద్రపాల శ్రీనివాస్,నరేశ్‌కుమార్ సూఫి అతిథులుగా హాజరయ్యారు. నీలం వెంకన్న సభాధ్యక్షత వహించారు.డప్పుస్వామి సామాజిక గీతాలనుఆలపించారు.పాలకుడు వక్రమార్గం పడుతున్నప్పుడు సరిచేయవల్సిన బాధ్యత కవులపై ఉంటుందని పుష్పగిరి పేర్కొన్నారు.

## డా.మండలస్వామి 'ఒట్టిచాపలు' ఆవిష్కరణ



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సృజనసాహితీ (నల్లగొండ ) ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా.మండల స్వామి రచించిన రచించిన ఒట్టిచాపలు -కథల సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది.పెరుమాళ్ళ ఆనంద్ సభాధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ,ఆవిష్కర్తగా డా.నాళేశ్వరం శంకరం వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా-డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.నామోజు బాలాచారి,డా.పసునూరి రవీందర్-సాహితీవేత్తలు హాజరయ్యారు. మండలప్రశాంతి తొలిప్రతిస్వీకర్త. డా.రూప్‌కుమార్ డ బ్బీకార్,డా.తండు కృష్ణ కౌండిన్య,రాపోలు సీతారామరాజు, ఏబూషి నరసింహ, గడ్డం శ్రీను ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. డా.సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు. కవి డా.మండలస్వామికు సాహితీవేత్తలు ఘననివాళులు అర్పించారు.

## నిర్మాణిక సందడి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :నిర్మాణిక సివిల్‌డిపార్ట్‌మెంట్ నేషినల్ సింపోజియం జేఎన్టీయూహెచ్ రాజన్నసిరిసిల్లా కాలేజీలో జరిగింది.రెండురోజుల పాటు విజయవంతంగా ఎన్నో టెక్నికల్ అంశాలను ఈ సింపోజియం చర్చించింది.విద్యార్థుల ఆటాపాటలతో సందడిగా ఈ వేడుక ముగిసింది.

### సాంస్కృతిక సారథులకు సత్కారం 28న..



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః ఈనెల 28న సా.5గం.లకు త్యాగ రాయ గాన సభ లో సాంస్కృతిక సంస్థల నిర్వాహకులకు సత్కార సభను రసమయి సంస్థ అధినేత డా.ఎంకే రాము నిర్వహించనున్నారు. డా.లక్కరాజు నిర్మల, పీఎస్‌కోటేశ్వరరావు, రామరాజు లక్ష్మీశ్రీనివాస్, డా.కావూరి శ్రీనివాస్, డా.కొత్త కృష్ణవేణి, పి.ఖాదర్‌బాబు, డా.మర్రికృష్ణారెడ్డి, డా.కొమర్రాజు వెంకట్ జ్ఞానకుమార్‌లను సత్కరి స్తున్నారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని నిర్వాహులు డా.ఎంకే రాము ఓ ప్రకటనలో తెలిపారు.



హెచ్.ఐ.సి.సి హైదరాబాద్ లో రెండు రోజులపాటు జరుగుతున్న "భారత్ సమ్మిట్ " కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ హైదరాబాద్

IN THE COURT OF THE HON'BLE JUNIORCIVIL JUDGE.
R.R. DISTRICT.AT: HAYATHNAGAR.
O.S.NO. 288OF 2025.
Between:
Gudepu Nagamani and others .....Plaintiffs
And
The Tahsildar Abdullapurmet & another ... Defendants
To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the legal heirs of deceasedGudepu Kishan.The above suit is posted to 09-06-2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 09-06-2025, at about 10.30 A.M. either in person or through an Advocate,failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of an open land bearing Plot No.136 North Part, admeasuring 100 Sq.Yards or 83.61 Sq.Metres, in Sy.No.454, situated at Pasumamula Village, erstwhile under Hayathnagar Mandal, presently under Abdullapurmet Mandal, Ranga Reddy Districtand bounded by:- NORTH : Plot No.137, SOUTH :Plot No.136 South Part, EAST: Plot No.109,WEST:25' Wide Road.
(BY ORDER OF THE COURT)
Hayathnagar.
Dt:26-04-2025
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate& Associates Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad,
Counsel for the Plaintiffs.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఘనంగా గులాబీ జెండా పండుగ

## బిఆర్ఎస్ జెండాలను ఎగుర వేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదీన వరంగంలో నిర్వహించే సభ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో జెండా పండుగ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, సాహెబ్‌నగర్, ఎస్‌కెడినగర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన జెండా పండుగ కార్యక్రమాలలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న సభకు మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి, ఉపాధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి, దయాకర్, యూత్ అధ్యక్షులు మునగాల రాఘవేందర్, మహిళా అధ్యక్షురాలు నిర్మలాదేవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగం రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు చందునాయక్, ఉద్యమ నాయకులు మాధవరం నర్సింహ్మారావు, గడ్డం మల్లేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, నాయకులు అనిల్‌కుమార్, ముద్దగౌని సుమన్‌గౌడ్, సామ బుచ్చిరెడ్డి, గంగం శివశంకర్, సతీష్‌గౌడ్, నక్క వెంకటస్వామి యాదవ్, అర్జున్‌గౌడ్, జగ్‌మోహన్, రషీద్, కొంగర మహేష్, కొత్త భాస్కర్, టిఆర్ఎస్‌వి నాయకులు మధుసూదన్‌రెడ్డి, బోయపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కుంచాల రాంబాబు, ప్రకాష్, పారంద శ్రీకాంత్, మహిళా నాయకులు ఇందిరారెడ్డి, వర్దని, రాణి, బిసి సెల్ ఉపాధ్యక్షులు రాజు యాదవ్, ఎస్‌కెడినగర్ కాలనీ గౌరవాధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షులు పురుషోత్తం, శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి టెంపుల్ చైర్మన్ సోమిరెడ్డి, సెక్రటరీ జానకి రామారావు, టెంపుల్‌గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు కృష్ణారావు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, గాయత్రినగర్ కాలనీ ఫేస్ -3 అధ్యక్షులు రాజుగౌడ్, భవాని ఎన్‌క్లేవ్ అధ్యక్షులు నర్సిరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ రాము, పార్టీ నాయకులు శేఖర్, రామకోటి, యాదగిరిరాజు, సురేష్, రాజేందర్‌గౌడ్, శంకర్‌పగిళ్ల, వెంకటేష్, రాఘునాద్, రవినాయక్, హరిబాబు, రంగనాయక్, చందు, జైసింగ్, లక్ష్మణాచారి, సతీష్, శేఖర్, గణేష్ యాదవ్, రవి, శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, రామలింగేశ్వర్‌రావు, జి.ఎన్. రావు, శ్రీ కాంత్, ఎస్‌కెడినగర్ కాలనీ పెద్దలు జంగారెడ్డి, నారాయణరెడ్డి, అమర్‌నాద్, నారాయణ, కమలాకర్, వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఖాసీం, ఇబ్రాహిం, రమేష్, భాస్కర్‌గౌడ్, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) అవిరళ కృషి

## విరాహత్ అలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే-ఐజేయు అవి రళ కృాషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కిం గ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూ జే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిల బడి, వారి సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందన్నారు. గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్క జర్నలిస్ట్ విశ్వసిస్తు న్నారని తెలిపారు. శనివారం మల్కాజి గిరి పద్మావతి ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన నిర్వ హించిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావే శానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనా రు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందు తున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని వెల్లడించారు. గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి రాలేదని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షి స్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిల బడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపా రు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలే దని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదన్నా రు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు అమలు కోసం నిరంతరం పోరాడుతుంద న్నారు. ముఖ్యంగా జర్నలిస్ట్ లకు ఆరోగ్య భీమా, ఇందిరమ్మ ఇళ్ళు, జర్నలిస్టల పిల్ల లకు ఉచిత విద్య అందించేందుకు టీయూడ బ్ల్యూజే ఐజేయు కృాషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. దీనిపై తమ సంఘం ప్రత్యేక దృాష్టి సారించినట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృాత్తిని అపవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడు తూ...విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలా ది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానా ల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొం తుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజక వర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, రాజేశ్వర్ రెడ్డి, చావా.శంకర్, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష్ణ, మహేష్, సుబ్బారా వు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, కృాష్ణమూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**★ఘనంగా విరాహత్ అలీ పుట్టినరోజు వేడుక...**

తెలంగాణ రాష్ట్ర వర్కిం గ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మల్కాజి గిరికి చెందిన పలువురు జర్నలిస్ట్ లు ఆయ నను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మా నించి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు.

**★ టీయూడబ్ల్యూజేలో చేరిక...** టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియ న్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమ క్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరా రు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవకుమార్, విశాల్ యాదవ్, శివకుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్య త్వం తీసుకున్నారు.

# మౌలాలిలో... ట్రాఫిక్ మళ్ళింపు : మల్కాజిగిరి ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ నర్సింహా

## రోడ్డు పనులు కారణంగా...నెలరోజుల పాటు అసౌకర్యం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి కమాన్ సమీపంలో గోపాల్ నగర్ నుండి లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కారణంగా ట్రాఫిక్ ను మళ్ళిం చినట్లు మల్కాజిగిరి ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ బి.నర్సింహా తెలిపారు. ఈ నెల 27 నుంచి మే 26 వరకు జెడ్ ఆర్టీఐ సిగ్నల్ నుండి రమాదేవి వరకు వయా మౌలాలి కమాన్ రోడ్డుని తాత్కాలికంగా క్లోజ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. వాహన దారులకు కలిగే ఈ అసౌకర్యాన్ని నివారించేందుకు, రోడ్ డైవర్షన్ ఏర్పాటు చేశామన్నారు. తార్నాక నుండి ఈసీఎల్ వెళ్లేవారు జెడ్ ఆర్టీఐ సిగ్నల్ వద్ద కుడి వైపు తిరిగి హెచ్ బి కాలనీ ఎన్టీఆర్ స్టాచ్ ద్వారా రమాదేవి హాస్పిటల్ నుండి వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఈసీఎల్ నుండి తార్నాక వెళ్లేవారు రమాదేవి ఆసుపత్రి సిగ్నల్ నుంచి ఎడమవైపు తిరిగి ఎన్టీఆర్ స్టాచ్ నుంచి హెచ్ బి కాలనీ గుండా మళ్లీ జెడ్ ఆర్టీఐ సిగ్నల్ వరకు రూట్ డైవర్షన్ ఉంటుందన్నారు. ప్రజలు దయచేసి ఈ అసౌకర్యాన్ని గమనించి ట్రాఫిక్ పోలీసు లకు, అలాగే ప్రభుత్వ అధికారులకు సహకరించాలని ఎస్ హెచ్ ఓ నర్సింహా కోరారు.



# ఉగ్రవాదాన్ని నిర్దాక్షిణ్యంగా అంతం చేయాలి

## – జాగో ఇండియా జాగో ఫౌండేషన్ చైర్మన్ జావీద్ షరీఫ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో ఉగ్రవాదాన్ని నిర్దాక్షిణ్యంగా అంతం చేయాలనీ జాగో ఇండియా జాగో ఫౌండేషన్ చైర్మన్ జావీద్ షరీఫ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పబ్లిక్ గార్డెన్స్ లో శనివారం పహల్గామ్లో అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ జాగో ఇండియా జాగో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పహల్గామ్ ఉగ్రదాడుల బాధితులకు 2 నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జావీద్ షరీఫ్ మాట్లాడుతూ ఉగ్రవాదం ప్రతి మానవునికి ముప్పు అని, దానికి మతం లేదని, అది శాంతినీ నాశనం చేస్తుందన్నారు. యువత ఉగ్రవాదాన్ని తిరస్కరించాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిలోఫర్ కేఫ్ యజమాని బాబు రావు, ఫౌండేషన్ సభ్యులు ముఖ్తర్, మణిలాల్ షా, డా. అలంగిర్ రిజ్వి, మొహమ్మద్ అలీ, అష్రాఫ్, కోచ్ ఖాలిద్, సురేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి నివాళులు

## బోరబండ నుండి నెక్లెస్ రోడ్డుకు ర్యాలీగా వెళ్ళిన హబీబా సుల్తాన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఉగ్రదాడిలో తమ ప్రాణాలను కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలి అలాగే వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని కలగచేయాలని బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన వేడుకున్నారు. ఉగ్రదాడిని నిరసిస్తు తెలంగాణ ప్రభుత్వం నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి కాంగ్రేస్ పార్టీ నెతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి హబీబా సుల్తాన ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు. అంతుకు ముందు నల్ల రిబ్బెన్‌లు ధిరించి కొవత్తులతో ర్యాలీ నిర్వహిస్తు ఉగ్రవాదం నశించాలి అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ గంగజమునా తహజీబ్ అంటు ఇక్కడ మనమందరం కలిసి మెలిసి కష్టసుఖాలను పంచుకుంటున్న ఈ తరుణంలో ఇలాంటి సంఘటనలు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. ఉగ్రవాదులకు తగిన గుణ పాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అని పేర్కొంటు ఉగ్రవాదం నశించాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, ఆనంద్, రవీందర్, దేవేందర్, యూసుఫ్, మున్న, మహబూబ్ బీ, మున్నీ, వహీదా, కృష్ణ , ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాలను 100 మంది కార్యకర్తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్ లకు గౌరవం ఇవ్వాలి




- బ్యాంకుల ఆర్థిక వృద్ధిలో గోల్డ్ అప్రైజర్స్ లది కీలకపాత్ర
- ఉద్యోగ భద్రతతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలి
- సమస్యల పరిష్కారం కోసం పోరాటానికైనా సిద్ధం
- ఎఐఈబిఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: బ్యాంకు ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్ గౌరవం ఇవ్వాల్సిందేనని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఎఐఈబిఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అన్నారు. హైదరాబాద్, కర్మన్ ఘాట్, ఏపిఆర్ గార్డెన్స్ లో శనివారం తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభ ఘనంగా జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి.రవీందర్ నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు బి.ఎస్.రాంబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల అర్థిక వృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్స్ అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు గోల్డ్ అప్రైజర్స్ వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులను అందజేయాలన్నారు. అదేవిధంగా వారికి కమిషన్ వేతనం రూపంలో అందజేసి గౌరవ ప్రదమైన జీవితాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల రిజర్వుబ్యాంక్ విడుదల చేసిన మార్గ దర్శకాలు గోల్డ్ అప్రైజర్స్ పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్‌ల్లో రుణాలు ఏగవేసిన బడా కార్పొరేట్లకు లక్షల కోట్లను మాఫీ చేసిన ఆర్‌బిఐ, అదే బ్యాంక్ ఆర్థిక వృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్ లకు మాత్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. సుదీ ర్ఘ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు గోల్డ్ అప్రైజర్స్ సంసిద్దంగా ఉండాలని నాయకులకు దిశా నిర్దేశనం చేశారు. పహాల్గాంలో ఉగ్ర ముకల దాడిలో మరణించిన వారికి మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శులు పి.వి.కృష్ణరావు, నల్లపరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, అజయ్ కుమార్, మధు సూదన్, తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్రోజు రాఘవ చారి, ఆంధ్రప్రదేశ్ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి నిరసనగా ఫిరోజ్ గూడ కాలనీవాసుల కొవ్వొత్తుల నిరసన




బాలానగర్ మేజర్ న్యూస్ : ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగినబుద్ధి చెబితేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అప్పుడే అమరులకు ఆత్మా శాంతిస్తుందని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాందూరి నరేంద్ర చార్య అన్నారు.కాశ్మీర్ పహాల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులను స్మరిస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని ఫిరోజ్ గూడ వాణి సొసైటీ, బస్తీ ప్రధాన కూడళ్లలో నిర్వహించిన ర్యాలీలో బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాందూరి నరేందర్ ఆచార్య పాల్గొన్నారు . ఈ ర్యాలీలో స్థానికులు రఘుపతి, సతీష్, మల్లయ్య, జహంగీర్ మాధవి, చిన్నారులు వైష్ణవి, రాకేష్ పవన్, లచ్చా గౌడ్, కుమార్ లతో పాటు గాయత్రీ అర్చక సంఘం అధ్యక్షుడు మోహనా చార్యులు, కార్యదర్శి సర్వేశ్వర శర్మ పాల్గొన్నారు.

## ఏఐసీసీ పిలుపు మేరకు పహల్గావ్ ఘటనకు సంతాపంగా కొవ్వొత్తుల ప్రదర్శన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం (రోటరీ చౌరస్తా ) వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఎంపీ , కాంగ్రెస్ పార్టీ ఎం.పీ లు, మాజీ ఎం.పీ లు, ఎమ్మెల్యేల తో కలిసి పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి . కార్యక్రమంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నానక్ రామ్ గూడలో "స్మైలైన్" డెంటల్ హాస్పిటల్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దంత వైద్య రంగంలో ఎంతో ప్రసిద్ధి చెందిన స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ తన మూడో బ్రాంచ్ ను నానక్ రామ్ గూడలో ప్రారంభించింది. ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా దంత వైద్య రంగంలో సరికొత్త ప్రమాణాలు పాటిస్తూ ఉన్నామన్నారు. నానక్ రామ్ గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మూడో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక సదుపాయాలతో పంజాగుట్ట, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ఇప్పటికే సేవలందిస్తున్నామని చెప్పారు. ఆధునిక వైద్య పద్ధతులపై ఎంతో నిబద్ధతతో ఉన్నామన్నారు. ఇదే స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ ను అగ్రపథంలో నిలిపిందన్నారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ సాంకేతికతను కలిగి ఉన్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్ధారణ పద్ధతులు అత్యంత కచ్చితత్వాన్ని అందిస్తాయని తెలిపారు. .మా గ్రూప్‌లోని మూడు హాస్పిటల్స్ లో 50 పైగా ఆధునిక దంత చెయిర్స్ ఉన్నాయన్నారు. అనుభవం గల 40 మంది నిపుణులు ప్రతి రోజూ 200 పైగా రోగులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. మా ప్రత్యేకత ఏమిటంటే.. ప్రతి రోగికి అత్యుత్తమ చికిత్స అందించేందుకు నిపుణుల బృందం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇది అత్యుత్తమ చికిత్స విధానం అన్నారు. ఇది అంతర్జాతీయంగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. అమెరికాలోని అనేక డెంటల్ క్లినిక్‌లు నిత్యం స్మైలైన్ నిపుణుల తో టెలీ కన్సల్టేషన్ ద్వారా సలహాలు తీసుకోవడం .. మేము పాటిస్తున్న ప్రపంచస్థాయి ప్రమాణాలకు, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఈ హాస్పిటల్‌లో జనరల్, కాస్మెటిక డెంటిస్ట్రీ, ఆర్థోడాంటిక్స్, పెడియాట్రిక్ డెంటిస్ట్రీ, ఎండోడాంటిక్స్, పెరియోడాంటిక్స్, ప్రోస్తోడాంటిక్స్, ఒరల్, మ్యాక్సిలోఫేషియల్ సర్జరీ వరకు విస్తృత సేవలు కలవన్నారు. ప్రివెంటివ్ డెంటిస్ట్రీపై ప్రత్యేకంగా దృష్టి సారించడం ద్వారా అన్ని వయస్సుల వారికి దీర్ఘకాలిక దంత ఆరోగ్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ ఆధునిక డెంటల్ హాస్పిటల్ దంత సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్సలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ, స్మైలైన్‌లో దంత వ్యాధులకు చికిత్స మాత్రమే చేయడం లేదని, మనుషులకు సేవ చేస్తున్నామని తెలిపారు. ప్రతి చిరునవ్వు వెనుక ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉంచడమే లక్ష్యమన్నారు. రోగుల సౌకర్యం, అత్యున్నత ప్రమాణాలతో స్టెరిలైజేషన్ యూనిట్లు కలవన్నారు. స్మైలైన్‌లో చికిత్స ఎంతో నైపుణ్యం కలిగిన వైద్యుల పర్యవేక్షణలో కలదన్నారు. అందులో డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ కీర్తి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ అమూల్య ఉన్నారని తెలిపారు .అధునాతన సీఈఆర్‌ఈసీ వ్యవస్థ ద్వారా ఒకే రోజు క్రౌన్‌లు, ఇన్లేలు, ఆన్లేలు తయారు చేయవచ్చన్నారు. దీని వల్ల చికిత్స వేగంగా అందుతుందన్నారు. రోగి ఎక్కువగా శ్రమపడే అవకాశం ఉండదన్నారు. లేజర్ డెంటిస్ట్రీ (మినిమల్లీ ఇన్వాసివ్) విధానంలో రోగికి అతి తక్కువ నొప్పితో చికిత్స అందుతుందని చెప్పారు. త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉందన్నారు. హాస్పిటల్‌లో ఉన్న అధునాతన డిజిటల్ ఇమేజింగ్ అధిక రిజల్యూషన్‌తో కూడిన చిత్రాలు అందిస్తుందని చెప్పారు. దీని ద్వారా కచ్చితమైన నిర్ధారణ, ప్రత్యక్షంగా చికిత్సను గమనించే వీలు కలుగుతుందని చెప్పారు.టూత్ వైటనింగ్ సిస్టమ్ జూమ్ తక్షణ ఫలితాలను అందిస్తుందన్నారు. ఇన్విసలైన్ క్లియర్ అలైనర్స్ రోగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

## క్యాన్సర్ ఆసుపత్రి వద్ద వృద్ధ రోగులకు పండ్ల పంపిణీ...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు నల్ల శివమాదిగ పుట్టిన రోజు సందర్భంగా పంజగుట్ట నిమ్స్‌తో పాటు బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రోగులకు పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా నీలోఫర్ ఆస్పత్రి వద్ద సైతం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తెలిపారు.

# పోలీసులు ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి




- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ దేవానంద్
- ఎస్ఆర్ నగర్ పోలీసుస్టేషన్‌లో ఉచిత వైద్యశిబిరం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఏడాది పొడవునా విధుల్లో నిమగ్నమవుతూ చాలామంది పోలీసులు తమ సొంత ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, కానీ విధుల ఒత్తిడి వల్ల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ దేవానంద్ అన్నారు. పోలీసులు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. నగరంలోని ఎస్ఆర్ నగర్ పోలీసుస్టేషన్‌లో సిబ్బంది కోసం ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో బరువు, ఎత్తు, బీపీ, ర్యాండమ్ బ్లడ్ షుగర్, హెమోగ్లోబిన్, కంటి పరీక్ష, వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకోలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా చేశారు. ఉదయం ఈ వైద్య శిబిరాన్ని సీఐ శ్రీనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఏసీపీ గంగిరెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్‌తో పాటు సుమారు వంద మంది వరకు పోలీసు సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ దేవానంద్ మాట్లాడుతూ, ప్రజలందరి క్షేమం కోసం నిరంతరం తపించే పోలీసులు తమ గురించి, తమ కుటుంబం గురించి కూడా ఆలోచించాలని కోరారు. విధి నిర్వహణలో ఉండే ఒత్తిడి వల్ల కనీసం వ్యాయామం చేసే తీరిక కూడా చాలామందికి ఉండదని.. కనీసం ఏడాదికోసారి తప్పనిసరిగా సమగ్ర వైద్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఒత్తిడి కారణంగా చాలా మందికి రక్తపోటు, మధుమేహం పెరుగుతాయని.. వాటిని అదుపులో ఉంచుకుంటే చాలావరకు వ్యాధులు దరిచేరవని చెప్పారు.



# తెలంగాణ ఉద్యమ కారుల టిజెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా నర్సయ్య గౌడ్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల టిజెఎసి రాష్ట్ర కన్వీనర్ గా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మేకపోతుల నర్సయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాంనగర్ లో శనివారం జరిగిన అడహాక్ కమిటీ సభ్యుల సమావేశంలో సభ్యులు నర్సయ్య గౌడ్ ను ఎన్నుకున్నారు. కో కన్వీనర్ లు గా జి. రూబీ స్టీవెన్ సన్, జి . వీరారెడ్డి కోఆర్డినేటర్ లు గా బండి రమేష్, తెలంగాణ వెంకన్న, ఉప్పు సుధాకర్, బొల్లం శ్రీనివాస్ , టి. రవీందర్ నియమితులయ్యారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలో ప్రకటిస్తామని కో కన్వీనర్ జి. రూబీ స్టీవెన్ సన్ తెలిపాడు. తెలంగాణ ఉద్యమ కారుల టిజెఎసికి మద్దతుగా తొలి మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు, రైల్వే జెఎసి నుంచి ముత్తయ్య యాదవ్, సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కన్వీనర్ గా మేకపోతుల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, ఫించన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా వరంగల్ బిఆర్ ఎస్ రజత్సవ బహిరంగ సభలో ఉద్యమ కారులకు మద్దతుగా తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం వరకు దశలవారీగా ఉద్యమ కార్యాచరణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన వివరించారు. ఆఖరికి ఉద్యమ కారుల సంక్షేమం లక్ష్యంగా జూన్ 1 న అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమ కారులు ఆమరణ నిరాహారదీక్షలు చేపడతారని నర్సయ్య గౌడ్ వివరించారు.

# మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం

● తలసేమియా రోగుల బాధితుల కోసం బ్లడ్ క్యాంప్ ● సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌సమాజంలోని తలసేమియా బాధితులకు రక్తం అందించడం కోసం నిరంతరం మెగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి వారి ప్రాణాలు నిలబెట్టడానికి నిరంతరం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ కృషి చేస్తుందని సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మెగా రక్త దాన శిబిరం వైదేహినగర్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరురక్తదానం చేయడం ద్వారా చాలా మంది ప్రాణాలు కాపాడిన వారం అవుతామన్నారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ నిర్వాహకులు చేపూరి శంకర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల సమాయార్థం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామన్నారు. సమాజ హితం కోరుతూ బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి తలసేమియా బాధితులను ఆదుకోవడానికి రెడ్ క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలు హర్షణీయమన్నారు. దేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా బాధితులు మరణిస్తున్నారని,మరణాలు ఆపడానికి వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్త దానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్యాంపులో రక్తదానం చేసేవారు బిఎన్‌రెడ్డినగర్ వైదేహినగర్ పార్క్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ కోరారు.

# ఓల్డ్ మల్కాజిగిరిలో పైప్ లైన్ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి హను మాన్ వ్యాయామశాల వద్ద శనివారం రూ 3.5 లక్షల అంచనా వ్యయంతో నూత నంగా చేపట్టనున్న పైప్ లైన్ పనులను కార్పొ రేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లోఏ. ఈ నవీన్, రమేష్, బీజేపీ జిల్లా అధికా ర ప్రతినిధి సునీల్, ఈస్ట్ ఆనందబాగ్ కాంటె స్టెడ్ కార్పొరేటర్ బక్క నాగరాజ్, జ్ఞానేశ్వర్, బాలకృాష్ణ , చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు



మియాపూర్,మేజర్ న్యూస్ : అటల్ జీ, సాధారణ కుటుంబం నుండి వచ్చిన, దేశానికి స్థిరత్వం, సుపరిపాలన నమూనాను అందించారని భారతదేశానికి కొత్త అభివృాద్ధి హామీ అందించారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. మియాపూర్ లోని శ్రీయ బ్యాంకెట్ హాల్ లో పార్టీ కన్వీనర్ కేశవ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు శనివారం ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని వాజ్పేయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి లాంటి నాయకుడు దేశానికి లభించడం గర్వించదగ్గ విషయమ న్నారు .రెండు సార్లు దేశంలో అధికారంలోకి వచ్చామంటే వాజ్పేయి నేర్పిన సిద్ధాంతాలే అన్నారు. పల్లెలు పట్టణాలు రోడ్డు, రైల్వే కనెక్టివిటీ పెంచారని, ఒక్క ఓటుతో అధికారం కోల్పోతామని తెలిసి కూడా వెనక్కి వెళ్ళ లేదన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు వాజ్పేయి చేశారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరావు, రామరాజు, మణిభూషణ్, అశోక్, వసంత్ యాదవ్, రమణయ్య రాధాకృాష్ణ యాదవ్ , నరసింహ చారి, వినయ, పద్మ,మహేష్ యాదవ్ ,జితేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి

## కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రండి అని.. బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రండి అని అన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ రజతోత్సవ సభ కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

# ఉమెన్ థీమ్ పార్క్ పనులు ప్రారంభం

## కోటి 99 లక్షలతో పార్కు అభివృద్ధి

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీ, ఎన్జీఓస్‌కాలనీ లో కోటి 99 లక్షల రూపాయల తో మంజూరైన వుమెన్ థీమ్ పార్క్ పనులు ప్రారంభం కావడంతో శనివారం బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వుమెన్ థీమ్ పార్క్ కోటి 99 లక్షల రూపాయల నిధులతో పార్కు అభివృద్ధి చేయడం చాలా సంతోషదాయకమన్నారు. వీలైనంత త్వరగా పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమార్, జలమండలి మేనేజర్ భవ్య, కాలనీ వాసులు వర్దని, వాణి, సుమ, శర్మ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాగర్ కాలనీ నూతన కమిటిని సత్కరించిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు శ్యామ్‌గౌడ్‌తో పాలు సభ్యులను మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. నూతన కమిటి కాలనీ అభివృద్ధి కోసం , కాలనీ వాసుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సంగరి, ఉపాధ్యక్షుడు కాలిష్ కృష్ణన్, కోశాధికారి కర్తకుమార్, సంయుక్త కార్యదర్శి ఏ మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజేష్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, అరుణ్‌బాబు, గణేష్ కుమార్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడి బాధితులకు నివాళి

## నారెడ్కో తెలంగాణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి బాధితులకు నివాళులర్పిస్తూ నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖ సంస్థ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది, దాని పేరు దుఃఖంలో, ఆవేశంలో, సంఘీభావంలో. బసవతారకం, ఇండో అమెరికన్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న కేబీఆర్ పార్క్ పార్కింగ్ లాట్ వద్ద ప్రారంభమైన మార్చ్ జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వద్ద ముగిసింది. ఈ శాంతియుత మార్చ్ లో జూబ్లీహిల్స్ వాసులు, (నారెడ్కో) తెలంగాణ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయసాయి మేకా, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కాళీ ప్రసాద్ దామెర, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ లయన్ వై కిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఇతర సీనియర్ సభ్యులు ఉన్నారు. ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఐక్యత, శాంతి స్థాపన గురించి ప్రదర్శనలో క్రింది సందేశాలతో కూడిన ప్లకార్డులను పట్టుకుని బాధితులకు సంతాపం తెలిపేందుకు, హింసకు వ్యతిరేకంగా గళం విప్పేందుకు కలిసి నిలబడదాం. కొవ్వొత్తి వెలిగించండి. ఒక జీవితాన్ని గౌరవించండి. శాంతి కొరకు మాట్లాడండి,. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయసాయి మేకా మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి కేవలం అమాయకుల జీవితాలపై జరిగిన దాడి మాత్రమే కాదని, మానవత్వం, శాంతిపై జరిగిన దాడి అన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా దుఃఖంలో, ఆగ్రహావేశాలతో, బాధితులకు, వారి కుటుంబాలకు అచంచలమైన సంఘీభావం తెలువుతున్నాం. నారెడ్కో తెలంగాణ కేవలం భవనాల ద్వారానే కాకుండా, కష్టకాలంలో కరుణ, సమిష్టి శక్తి ద్వారా సమాజాలను ముందుకు తీసుకు వెళ్లాలని నమ్ముతుంది అన్నారు. నారెడ్కో తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కొవ్వొత్తుల ఊరేగింపు కేవలం దుఃఖ వ్యక్తీకరణ మాత్రమే కాదు, శాంతి, ఐక్యత చీకటి క్షణాల్లో ఒక్క చిన్న జ్వాల కూడా ఆశను రేకెత్తించగలదు. నారెడ్కో తెలంగాణ బాధితులకు సంఘీభావంగా నిలుస్తుంది, హింస, భయంపై శాంతి కరుణ ఎల్లప్పుడూ విజయం సాధించాలనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుందని తెలిపారు.

## అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.ఎస్. ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరుమీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని,కుటుంబ సభ్యుల,మిత్రుల ,ప్రభుత్వ ఉద్యోగుల ప్రోత్సహంతో మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు భగవంతుడికి ఎంతో రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,జిల్లా సభ్యులు ముఖీమ్ ఖురేషి,పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్,చంద్రశేఖర్,ఉస్మాన్ అలీ, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్,వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని డివిజన్ ల నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలువునిచ్చారు. శనివారం ఓ సమావేశంలో కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఈ సభను మన ఇంటి పండుగగా భావించి పార్టీ శ్రేణులు అందరూ సభకు తరలి రావడంతో పాటు పార్టీ సానుభూతిపరులను పనులను సభకు తరలించాలని పార్టీ శ్రేణులను కోరారు. పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేసే ప్రతి కార్యకర్తకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు.



## పరుపునకు మంటలు అంటుకొని ఊపిరి ఆడక చిన్నారి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దొంగల కోసం పెట్టిన మస్కిటో కాయలు ప్రమాదవశాత్తు తరువుపై పడి అంటుకొని పొగకు ఊపిరాడక ఓ చిన్నారి మృతి చెందిన ఘటన పెద్ద అంబర్పేట్ భువనేశ్వరి కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో నివాసం ఉంటున్నాను అబ్దుల్ ఖాదర్ జిలాని, ఫజియా బేగంకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు. శుక్రవారం రాత్ర జిలాని తన పెద్ద కొడుకు అర్షాన్, పెద్ద కూతురు ఆఫియా కలిసి హాల్లో నిద్రిస్తున్నారు. భార్య ఫౌజియా బేగం అబ్దుల్ రెహమాన్ (4), అతిఫా కలిసి బెడ్ రూమ్ లో పడుకున్నారు. ఈ క్రమంలో దోమల కోసం పెట్టిన మస్కిటో కాయిల్ ప్రమాదవశాత్తు బెడ్రూంలో పడుకున్న పిల్లల పరుపుపై పడి మంటలను పెద్ద మొత్తంలో పొగ చేరుకోవడంతో రెహమాన్ స్పాట్లోనే చనిపోయాడు. కూతురు అతిఫా ఆరోగ్యం విషమించడంతో నీలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ మేరకు హయత్నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పెహల్గాం ఘటన క్షమించరానిది

- హత్యాకాండకు పాల్పడిన ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి : చాడా వెంకట్ రెడ్డి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు
- బాధిత కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి : కృష్ణ ప్రసాద్ భారత జాతీయ ఉద్యమ జాతీయ కన్వీనర్




సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నెక్లెస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టెర్రరిస్టు మూకలు ఒక పథకం ప్రకారము ఎప్పుడు లేని విధంగా పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని 28 మంది అమాయకులను చంపడాన్ని యావత్ ప్రపంచం ఖండిస్తున్నదనీ అన్నారు. ఎటువంటి మానవత్వం లేకుండా అత్యంత దారుణంగా ఉగ్రవాదులు జరిపిన ఈ మానవ హననం క్షమించరాని నేరం. ఈ దాడులకు పాల్పడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మారణ హోమం జరిపిన ఉగ్రవాదులను శిక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. నిఘా సంస్థలు దాడులు జరిగే అవకాశం ఉందని చెప్పినప్పటికిని పర్యాటకులకు రక్షణ కల్పించకపోవటం దారుణం. ఉగ్రవాదులు జరిపిన ఈ దాడిని ప్రజలందరూ ఖండిస్తూ ముందుకు రావటం మన ఐక్యతకు నిదర్శనం.కానీ సంఘ పరివార్ శక్తులు ఉద్దేశపూర్వకంగా ముస్లిం మతానికి సంబంధించిన సమూహం పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో ప్రకటనలు గుప్పిస్తూ ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో యావత్ భారత సమాజమంతా చైతన్యంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. పుల్వామా సంఘటన జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం పైన అనేక ఆరోపణలు రావడం జరిగింది. ఆరోజు ఈ ఉగ్రవాద సంస్థల పట్ల కఠినంగా వ్యవహారం చేసి ఉండి ఉంటే పహల్గాం లాంటి సంఘటన జరిగేది కాదు. సైనికుల, ప్రజల ప్రాణాలతో బిజెపి ఓట్ల రాజకీయాలు మానుకోవాలి అని అన్నారు.దాడిలో మరణించిన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము కల్పించి వారినీ ఆదుకోవాలి .అదేవిధంగా క్షతగాత్రులుగా ఉన్నటువంటి వారికి మెరుగైన వైద్య సదుపాయము కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉగ్రవాద దాడితో టూరిజం పై ఆధారపడి బతికే కాశ్మీర్ ప్రజల ఆర్థిక పరిస్థితి దారుణంగా దెబ్బతినే అవకాశం ఉన్నది. ఉగ్రవాద దాడుల నుంచి అనేకమందిని కాపాడటానికి ప్రయత్నం చేసి చనిపోయిన సయ్యద్ ఆదిల్ షా స్పూర్తి తో కాశ్మీరీ ముస్లిం యువత ఉగ్రవాదాన్ని తరిమి కొట్టాలని పిలువునిచ్చారు. కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి నెలకొల్పాలంటే అక్కడి ప్రజల మనసులను గెలవాలి వారికి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలి. ఈ సమయంలో భావోద్వేగ ప్రకటనలకు భారత ప్రభుత్వం దూరంగా ఉండి సమస్య పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో ఒత్తిడి తీసుకొచ్చి ఈ ఉగ్రవాద నిర్మూలనకు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి స్టాలిన్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, సలీం ఖాన్ ఉమర్ ఖాన్, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహమూద్,నరసింహ, కళ్యాణ్,అనిల్, లతీఫ్, నాయకులు హేమంత్, ఎఐటియుసి నాయకులు జంగయ్య భాస్కర్ , సత్యనారాయణ ,కృష్ణ, అరుణ్ , వంశి,ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్న్యూస్ః ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్తాపం చెంది ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేట్బషీరాబాద్ పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై మహేశ్వరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు టీ. నాగ దుర్గాస్వామి(40), తండ్రి పేరు సత్యనారాయణ జొమాటోలో ఫుడ్ డెలివరీ బాయ్గా పని చేస్తుండేవాడని, ఈ నెల 25న ఉదయం సుమారు 8 గంటల సమయంలో రిమైటెడ్ డెలివరీ పని గురించి తన బైక్పై తన ఇంటి నుండి అనగా శ్రీ సాయి ఎలైట్ అపార్ట్మెంట్ వామనపురి కాలనీ కుత్బుల్లాపూర్ నుండి వెళ్ళాడని, సాయంత్ర వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదని, అతని భార్య టి. నాగలక్ష్మి ఎన్ని కాల్స్ చేసిన సమాధానం రాలేదని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 26న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో బొల్లారం రోడ్డులోని ఓ చెట్టుకు నాగదుర్గాస్వామి ఉరి వేసుకున్నట్లు స్థానికులు సమాచారం అందించడం జరిగిందన్నారు. మృతుడు నాగదుర్గాస్వామి ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్వరెడ్డి తెలిపారు. కాగా మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని నర్సాపురంకు చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు.

# వనస్థలిలో వైభవంగా బిఆర్ఎస్ జెండా పండుగ

**• జై తెలంగాణ నినాదాలతో హోరెత్తిన వనస్థలి కాలనీలు • గులాబీ జెండా నీడలోనే తెలంగాణ సురక్షితం : ఎమ్మెల్యే దేవిరెడ్డి • లక్షలాదిగా తరలుదాం ఆత్మీయంగా ఆశీర్వదిద్దాం : చింతల రవికుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారత రాష్ట్ర సమితి రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరుగనున్న వేడుకల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం డివిజన్ లో శనివారం పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏ టైప్ క్వాటర్స్, వనస్థలిపురం కాంప్లెక్స్, ప్రశాంత్‌నగర్ కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ, టి.వి కాలనీ చౌరస్తాలలో బారాస పార్టీల జెండాలను ఆవిష్కరించి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తల జై తెలంగాణ నినాదాలతో కాలనీలు హోరెత్తాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి హాజరై ఈనెల 27 వ తేదీన వరంగల్‌లో జరుగుతున్న రజతోత్సవ సభకు మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం అధ్యక్షులు చింతల రవికుమార్ మాట్లాడుతూ గులాభీ జెండా తెలంగాణ ప్రజల అండ అని, రాష్ట్రం ఇపుడు కేసీఆర్ రాక కోసం ఎదురు చూస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను పరిరక్షించుకోవడానికి గులాబీ జెండా అన్ని గ్రామాలు, వాడల్లో ఎగరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు లత ఆనంద్‌రాజ్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గొని శ్రీధర్‌గౌడ్, నాయకులు పి.వి. నరసింహారావు, దూసరి మధు గౌడ్, గడ్డం మల్లేష్‌గౌడ్, చాపల శ్రీనివాస్‌యాదవ్, మిట్టా రామ్మోహన్, రాజునాయీ, కిషోర్ కుమార్, విజయ్, లడ్డూ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు.జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హొటల్ చౌరస్తా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో ఉగ్రదాడి అమానుషం అని అన్నారు. ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని అన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొన్నారు. ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని తెలియచేసారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకర మైనదని క్షమించరానిదని తెలియచేసారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుం డా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపివేయడం దుర్మార్గం

## కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నాయకుల ధర్నా



కొంపల్లి, మేజర్న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే, కాంగ్రెస్ నాయకులు, వారి మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు చింపుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని అత్యుత్సాహం ప్రదర్శించి ఫ్లెక్సీలు చింపివేయడం, తొలగించడం వంటి పనులు చేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులపై రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తూ రజతోత్సవ వేడుకలను భంగపరచామని శునకానందం పొందవచ్చు గాని, తెలంగాణ ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్పై ఉన్న ప్రేమ, మా ఆ పార్టీపై ఉన్న ప్రేమ, నమ్మకాన్ని తగ్గించలేరని, తెలంగాణ బంగారు భవిష్యత్తుకు బీఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్, గాజులరా మారం జంట సర్కిళ్లకు చెందిన ఉప కమిషనర్లను కలిసి అర్ధరాత్రి వేళలో ఫ్లెక్సీలను చింపిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## బేవిండో ఫర్నిచర్, డెకోర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలోని హైందవ నిమంత్రన్లో నూతనంగా ఏర్పాటు చేసిన బేవిండో ఫర్నిచర్ అండ్ డెకోర్ ఎగ్జిబిషన్ను శనివారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేయడంలో ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు ప్రవీణ్ రావు, షన్ను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణల కూల్చివేతలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణలను కూల్చివేశారు. శనివారం హయత్ నగర్ నుంచి కుంట్లూర్ రోడ్డుకు ఇరువైపుల రోడ్డును ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన దుకాణాలు, డబ్బాలను జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. కాగా, పలుచోట్ల కూల్చివేతల్లో వివక్ష చూపుతూ కొంతమందికి సంబంధించిన ఆక్రమ నిర్మాణాలు కూల్చివేయలేదని బాధితులు ఆరోపించారు.

## నియోజకవర్గంలో చేపట్టిన

# అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తాం

## ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని క్యామ్లెట్ లే ఔట్ కాలనీ, మాధవ హిల్స్, గోల్డెన్ తులిప్, రాజరాజేశ్వరి కాలనీ, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీ,ప్రేమ్ నగర్ బ్లాక్ కాలనీలలో రూ. 2 కోట్ల75 లక్షలతో కార్పొరేటర్ హమీద్ పటేల్, ఆదేవిందంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, గోపన్ పల్లి విలేజ్, సోఫా కాలనీ, సాయి ఐశ్వర్య, టెలికాం నగర్, వినాయక నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల7 లక్షలతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అభివృాఎద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ ఎంతో కీలకం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ ఎంతో కీలకమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఆచారి కుంట చెరువును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూగర్భ జలాల నీటిమట్టం సమృాఎద్ధిగా పెరిగినట్లయితే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి ఉండదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామని, రానున్న రోజుల్లో కూడా ఆచారి కుంట చెరువు అభివృాఎద్ధికై మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా, మీ సేవకునిగా ఎన్ని నిధులైన కేటాయించి అభివృాఎద్ధి పరుస్తామన్నారు. చెరువు అభివృాఎద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, పిల్లల ఆటవిడువుకై పార్క్ అభివృాఎద్ధి పనులకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాయి బృాఎందావన్ ఎస్టేట్స్, వెంకట సాయి హోమ్స్, స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ వాసులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. అంతకముందు సాయి బృాఎందావన్ ఎస్టేట్స్ వద్ద శ్రీ బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేందర్రావు, ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, సాయి బృాఎందావన్ ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , మహిళా నాయకురాలు, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సారూ పించన్ ఇప్పించండి

## 9 ఏళ్లుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): కట్టుకున్న వాడు చనిపోయి తొమ్మిదేళ్లవుతుంది. ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వం ద్వారా పించన్ వస్తుందని ఆశతో అధికారులు చుట్టూ తిరుగుతున్నా ఆమె గోడు వినేవారే లేకుండా పోతున్నారు. పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీకి చెందిన తారాబాయి భర్త 2016 సంవత్సరంలో చనిపోయాడు. వితంతు పించన్ కోసం అప్పటి నుండి కనిపించిన అధికారితో సహా మొరపెట్టుకున్నా ఆమెకు పించన్ మాత్రం రావడం లేదు. తొమ్మిదేళ్లుగ బీఆర్ఎస్ హయాంలో పించన్ రాలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తనకు పించన్ ఇప్పించాలని తారాబాయి వేడుకుంటుంది. ఈ విషయమై ఉన్నతాదికారులు స్పందించి తారాబాయికి పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రధాని మోడీ హయాంలో అంతా సుభిక్షం

## బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26) : దేశ ప్రధాని మోడీ హయాంలో దేశంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో ముందుకు పోతుందని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బీజేపి పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆద్వర్యంలో మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెల్లి కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి ఆరాతీసి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య, కక్కునూరి వెంకటేశ్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేడు అభివృద్ధి జరుగుందంటే అందులో కేంద్ర ప్రభుత్వ నిధులే అధికమని అన్నారు. బీజేపి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని పేదల సంక్షేమం కోసం అహర్నిషలు పనిచేస్తుందన్నారు. పేద ప్రజల కోసం ప్రధాన్మంత్రి గరీబ్ యోజన, సురక్ష భీమా యోజన, జీవన్ జ్యోతి యోజన, కిసాన్ సమ్మాన్ యోజన వంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ కురుమయ్య, బూత్ అధ్యక్షుడు కుర్వ రాజు, అజయ్, మ్యాస సురేష్, సార అంజయ్య గౌడ్, అంబటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో ఆన్‌లైన్ దరఖాస్తుల ఫారాలను మండల-వార్డుల కార్యాలయంలో అందజేయాలి : ఎం. ప్రేమ్‌కుమార్





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః రాజీవ్ యువ వికాసం పథకంకింద మీ సేవాల్లో దరఖాస్తు చేసుకున్న ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలను మండల కార్యాలయంలోగాని, సంబంధిత బల్దియా వార్డు కార్యాలయాల్లో దరఖాస్తుదారులు సత్వరమే అందజేయాలని నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ కోరారు. శనివారం నాంపల్లి మండల కార్యాలయంలో ఆయన రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించిన దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. నాంపల్లి మండల పరిధిలో మీసేవా కేంద్రాలద్వారా మొత్తం 6,684 మంది దరఖాస్తు చేసుకోగా,వాటిలో తమ కార్యాలయానికి ఆన్‌లైన్ దరఖాస్తులు కేవలం 2,430 వచ్చాయని,వాటిలో ఇప్పటికే తమ కార్యాలయంలో ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ కార్పొరేషన్ల సిబ్బంది,బల్దియా యు.సి.డి.సిబ్బందిద్వారా దరఖాస్తులను స్క్రూటీని కార్యక్రమ శరవేగంగా చేపడుతున్నామని,ఇప్పటివర కు 2,184 దరఖాస్తులను స్క్రూటీని చేసినట్లు,ఇంకా 246 పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెప్పారు. గత 20 రోజులనుంచ వివిధ కార్పొరేషన్ల సిబ్బంది తమ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను స్క్రూటీని చేసే పనిలో నిమగ్నమయ్యారని,ఏవరైతే మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారో,వారందరు సత్వరమే మండల కార్యాలయంలోగాని, సంబంధిత బల్దియా వార్డు కార్యాలయంలో రిసోర్స్ పర్సన్‌లను అందుబాటులో ఉంచామని, ఆన్‌లైన్ దరఖాస్తు పత్రాలను అందజేయాలని ఆయన కోరారు. ఏవరైనా దరఖాస్తుదారులు వ్యవసాయ రుణంకోసం దరఖాస్తు చేసుకుంటే,పట్టా పాస్‌బుక్‌ను, అంధులు, వికలాంగులు అయితే,వారు తమ సదరం సర్టిఫికేట్‌ను,కార్లకోసం దరఖాస్తు చేసుకుంటే,హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లతోపాటు తప్పని సరిగ్గా ప్రతి దరఖాస్తుదారుడు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలతోపాటు ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,రెండు పాస్‌పోర్ట్ ఫోటోలను తప్పని సరిగ్గా తమ వెంట తీసుకునివచ్చి తమకు అందజేయాలని తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ తెలిపారు. దరఖాస్తుల స్క్రూటీ ప్రక్రియ శరవేగంగా చేపడుతున్నందున,మీసేవల్లో దరఖాస్తు చేసుకున్నవారు సత్వరమే మండల కార్యాలయంలోగాని, సంబంధిత బల్దియా వార్డు కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

# ఈనెల 28వ తేదిన మహిళల సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం-జిల్లా అభివృద్ధి అధికారి

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జాతీయ మహిళా కమీషన్ తరపున హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఈనెల 28వ తేదిన బేగంపేట్ గ్రీన్ ల్యాండ్ టూరిజం ప్లాజాలోని సమాగమం హాల్‌లోని రెండవ అంతస్థులో సోమవారం ఉదయం10.30 గంటలనుంచి సాయంత్రం 6.00 గంటలవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, మహిళలనుంచి ప్రత్యేకంగా వారు ఏదుర్కొంటున్న సమస్యల అర్జీలను నేరుగా స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీలోని జాతీయ మహిళా కమీషన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై "రాష్ట్రియ మహిళా ఆయోగ్ ఆప్కేద్వార్-మహిళా జన్‌సున్వాయి" పేరుతో ప్రత్యేకంగా మహిళల సమస్యలపై ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జాతీయ మహిళా కమీషన్‌కు తమ ఫిర్యాదులను సమర్పించాలనుకునే మహిళలు పైన తెలిపిన చిరునామాకు నేరుగావచ్చి తమ అర్జీలను సమర్పించాలని ఆయన కోరారు. ఇట్టి ఫిర్యాదులను వేగంగా,సమర్ధవంతంగా పరిష్కరించడమే ప్రజావాణి లక్ష్యమని జిల్లా అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఫ్లెక్సీలు తొలగించి శునకానందం పొందుతున్నారు : దృష్టిపెట్టాలి : బిఆర్ఎస్ శ్రేణులు



కొంపల్లి మేజర్ న్యూస్ : అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తూ రజతోత్సవ వేడుకలను భంగపరచామని శునకానందం పొందవచ్చు గాని, తెలంగాణ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ పై ఉన్న ప్రేమ, మా ఆ పార్టీపై ఉన్న ప్రేమ, నమ్మకాన్ని తగ్గించలేరని, తెలంగాణ బంగారు భవిష్యత్తుకు బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలువురు ప్రజా ప్రతి నిధులు, అధ్యక్షులు, నాయ కులు, కార్యకర్తలు స్వచ్ఛం దంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అర్ధరాత్రి సమయంలో డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది చింపివేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ లకు చెందిన ఉప కమిషనర్లను కలిసి అర్ధరాత్రి వేళలో ఫ్లెక్సీలను చింపిన ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే, కాంగ్రెస్ నాయకులు, వారి మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఫ్లెక్సీలు చింపుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని అత్యుత్సాహం చూపించి ఫ్లెక్సీలు చింపివేయడం, తొలగించడం లాంటి పనులను చేస్తూ బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులపై రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృాఎష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ గౌతం





దుండిగల్ మేజర్ న్యూస్ : భూభారతి చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో రైతులు తెలిపిన అన్ని సమస్యలకు ఈ చట్టంలో పరిష్కరించే అవకాశం ఉందని, మీ గ్రామాలలో రెవెన్యూ అధికారులు నిర్వహించే రెవెన్యూ సదస్సులో మీరు దరఖాస్తులు ఇస్తే వాటికి శాశ్వత, సత్వర పరిష్కారం ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్పష్టం చేసారు.శనివారం దుండిగల్ మండలంలోని గండిమైసమ్మ గ్రామంలో గల మేకల వెంకటయ్య ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అవగాహన సదస్సులో రైతులు తెలిపిన సమస్యలకు ఈ భూభారతి చట్టంలో పరిష్కారం ఉంటుందని, భూభారతి పరిధిలో లేని సమస్యలకు తగు సూచనలు రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. భూధాన్, ఇనాం చట్టాల ద్వారా కలిగే సమస్యల పట్ల సదస్సు ఏర్పాటు చేస్తామని, రెవెన్యూ శాఖామాత్యులు చేప్పారని కలెక్టరు తెలిపారు. దాదావు 20 నుండి 25 భూ చట్టాలు ఉన్నాయని,



వాటన్నింటిని క్రోడీకరించి ఒక నూతన చట్టాన్ని తీసుకురావాలని రెవెన్యూ మంత్రి ఆలోచనలో ఉందన్నారు. రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా అన్ని చట్టాలను కలిపి సింగిల్ రెవెన్యూ చట్టం త్వరలోనే తేవడం జరుగుతుందన్నారు. ధరణి చట్టం లోరెవె న్యూ శాఖ చేతులు కట్టేసినట్టు అయిందని, ఈ భూభారతితో రైతుల, భూస్వాముల భూ సమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, హైడ్రా అన్ని శాఖల సమన్వయంతో ఎంక్రోచ్ మెంట్ సమస్యల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు. ఈ సదస్సులో మీరు అందించిన భూభారతిలో తీరని సమస్యలను, సూచనలను ప్రభుత్వం దృాష్టికి తీసుకువెళతామని కలెక్టరు సూచించారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని అదనవు కలెక్టరు వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహాసీల్దార్ల దృాష్టికి తీసుకువెళతారని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, దుండిగల్ తహాసీల్దారు మతిన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా భవిష్యత్తు మార్పుకు హైవిజిన్ ప్రేరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైవిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశల తాడులు విద్యపై దాతృాఎత్వం మరియు సంస్థాగత సామాజిక బాధ్యత సదస్సు నగరంలోని హోటల్ పార్క్ హయత్లో ఘనంగా నిర్వహించబడగా, ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి మరియు సంయుక్త జాతి సంస్థ పర్యావరణ కార్యక్రమ మానవతా దూత దియా మిర్జా, భారతదేశవు తొలి విశ్వసుందరి, నటి మరియు దాత స్మ్మితా సేన్లు ముఖ్య అతిథులుగా హాజరై విద్య ద్వారా జీవిత మార్పు ఎలా సాధ్యమవుతుందో ప్రసంగిస్తూ, సమగ్ర విద్యావకాశాలను అందించడానికి సమిష్టి దాతృాఎత్వం ఎంత అవసరమో ఉదాత్తంగా వివరించారు. విద్యను సమాజాధికారానికి వునాది గా అభివర్ణిస్తూ నిర్వహించిన విద్యలో దాతృాఎత్వం, సంస్థాగత సామాజిక బాధ్యత పాత్ర: సమగ్ర అభ్యాసం ద్వారా సమాజాన్ని శక్తివంతం చేయడం అనే అంశంపై పటిష్ఠ చర్చను దియా మిర్జా సమన్వయం చేయగా, ఇందులో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖల ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, కిమ్స్ ఆసుపత్రుల సంస్థాధిపతి డాక్టర్ బి. భాస్కర్ రావు, డెలాయిట్ సంస్థ హైదరాబాద్ కార్యాలయాధికారి విరాజ్ మల్హాన్, హైదరాబాద్ యునైటెడ్ వే ముఖ్య నిర్వాహక అధికారి రేఖా శ్రీనివాసన్, ఆగా ఖాన్ పాఠశాలల ప్రపంచ మాజీ విద్యార్థుల సంబంధాల విభాగాధిపతి తారా మేనన్లు పాల్గొని, కార్పొరేట్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాల మధ్య భాగస్వామ్యం ఎంత కీలకమో, విద్యలో అసమానతలను తొలగించడంలో దీర్ఘకాలిక మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య ప్రాధాన్యతను ప్రస్తావించారు. ఈ సందర్భంగా హైవిజన్ ఫౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఒక వేలకు పైగా ప్రతిభావంతులు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల జీవితాలను మారుస్తూ, ఉన్నత విద్య, ఉపాధి, ప్రకాశవంతమైన భవిష్యత్తు సాధించేందుకు దారిచూవుతున్న ప్రేరణాత్మక ప్రయాణాన్ని వివరించగా, 2035 నాటికి పది వేల మందికి పైగా విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేయాలని సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్నదిని తెలియజేశారు. ఫౌండేషన్ స్థాపకులు లైలా కజానీ, అస్లామ్ హిరానీ, డాక్టర్ ప్యార్ అలీ జివాని, వి.ఎస్. గణేష్, వూనం యార్లగడ్డలు తమ అనుభవాలను పంచుకుంటూ ఫౌండేషన్ విజయాలను, సామాజిక మార్పులో తమ పాత్రను గర్వంగా వివరించారు. కార్యక్రమంలో కార్పొరేట్ భాగస్వాములైన కాలములు సమయం, జయ్ అలోక్కడులు, రాధా ఉక్కు సంస్థ, డ్యాక్స్ సంస్థల మద్దతును గుర్తించి సత్కరించారు. సాయంత్రం ప్రత్యేక ఆకర్షణగా కవి ఇక్బాల్ రచన చిత్రానికి శబ్దం ఆధారంగా కథక్ నర్తకి కవిత గులేచా కవితా–నాట్య ప్రదర్శన జరపగా, దీని ద్వారా కళల ద్వారా దాతృాఎత్వ భావనను ప్రతిబింబించారు. కార్యక్రమ ముగింపులో దియా మిర్జా, స్మ్మితా సేన్ల మధ్య హృాఎద్యమైన సంభాషణ జరగ్గా, అనంతరం హైవిజన్ విద్యార్థులతో జరిగిన ముచ్చట కార్యక్రమం సాయంత్రాన్ని మరింత జ్ఞాపకాలతో నింపింది. ఫౌండేషన్ నాయకత్వం మాటల్లో ఆశల తాడులు కేవలం ఒక కార్యక్రమం కాదు, అది విద్య, గౌరవం, స్వేచ్ఛలతో యువ కలలను అభివృాఎద్ధి చేసే ఒక ఉద్యమం; ప్రతి చిన్నారి భవిష్యత్తును కలసి నిర్మించాల్సిన పిలువు అని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన వికలాంగులకు సన్మానం



కాప్రా, మేజర్ న్యూస్:చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరుతున్న కాప్రా డివిజన్ గాంధీనగర్ కు చెందిన వికలాంగుడు రాఘువేందక్రు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో★బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నంగునూరి మహేష్, కొప్పుల కుమార్, మచ్చ కొండల గౌడ్, లింగంపల్లి సోమయ్య, మహిళ నాయకురాలు సరిత నాయక్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చెత్తకుప్పలో నవజాత శిశువు మృతదేహం లభ్యం



కొంపల్లి, మేజర్న్యూస్ః చెత్తకుప్పలో నవజాత శిశువు మృాఎతదేహం లభ్యమైన హృాఎదయవిదారక ఘటన శనివారం పేట్బషీరాబాద్ పీఎస్ పరిధిలోని గ్రీన్పార్క్ అవెన్యూలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రీన్పార్క్ అవెన్యూలో ఉన్న చెత్తకుప్పల వద్ద శనివారం ఒక నవజాత ఆడ శిశువు మృాఎతదేహంను స్థానికులు గుర్తించి వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని పరిశీలించగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు శిశువును అక్కడ వదిలిపెట్టి వెళ్ళిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరువుతున్నట్లు ఎస్సై మహేశ్వర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పించిన సికింద్రాబాద్ న్యాయవాదులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాశ్మీంర్లోని ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టులో ఉగ్రవాద దాడిల్లో మరణించిన వారికి నివాళుల అర్పించిన న్యాయవాదులు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ వై. వసంత్ కుమార్, ఎ.ఎస్. భాస్కర్ గిరి, జి. దిలీప్ కుమార్లు పాల్గొన్నారు.

# సిలిండర్లు పేలి పెద్ద ఎత్తున గుడిసెలు దగ్ధం







హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు గుడిసెలో సిలిండర్ పేలడం తో మంటలు అంటుకొని చుట్టుపక్కల ఉన్న గుడిసెల్లోని సిలిండర్లు పేలి పెద్ద సంఖ్యలో గుడిసెలు దగ్ధమైన ఘటన హయత్ నగర్ సమీపంలో రావినారాయణరెడ్డి కాలనీ లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో ఏర్పాటు చేసిన ఓ గుడిసెలో శనివారం మధ్యాహ్నం సమయంలో ఉన్నట్టుండి సిలిండర్ పేలింది. దీంతో సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. అసలు వెంటనే బయటకు పరుగులు తీయగా, మంటలు చుట్టుపక్కల ఉన్న గుడిసెలకు వ్యాపించాయి. దీంతో సుమారు 80 నుంచి 100 వరకు గుడిసెలు మంటల్లో దగ్ధమయ్యాయి. అప్రవతమైన స్థానికులు బయటకు పరుగులు తీస్తూ వారి వద్ద ఉన్న సిలిండర్లను కూడా చేతులతో ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న హయత్ నగర్, ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ల అధికారులు 4 ఫైర్ ఇంజన్లతో వచ్చి మంటలను అదువులోకి తీసుకువచ్చారు. గుడిసెలకు మంటలు అంటుకున్న సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న సీపీ సురేష్ బాబు, డీసీపీ ప్రవీణ్ కుమార్, ఏసిపి కాశిరెడ్డి, అడిషనల్ డీసీపీ కోటేశ్వర రావు, సీఐలు ఎస్సైలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో, సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాలిపోయిన గుడిసెకు 4000 రూపాయలు ఇచ్చారు అక్కడ ఉన్న జనాలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి పెద్ద ప్రమాదం షేర్ చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

# ఉగ్రదాడి క్షమించరానిది

## దాడిని నిరసిస్తూ వెంగళరావునగర్‌లో క్యాండిల్ ర్యాలీ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడి దారుణమని, క్షమించరానిదని వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ, దాడిని నిరసిస్తూ శనివారం రాత్రి వెంగళరావునగర్ టీ-జంక్షన్ నుండి ఎస్ఆర్ నగర్ ప్రధాన రహదారి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో పాకిస్థాన్ జెండాను దగ్ధం చేశారు. ఈ దాడులకు పాల్పడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి పూదోట శౌరిరాజు, ఉపాధ్యక్షులు అర్జున్, కోశాధికారి సునీత, మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ గుప్తా, జబ్బార్, అజయ్ కుమార్, వెంకట్రామిరెడ్డి, శివకుమార్, శ్రీనివాస్, సంతోష్, సీహెచ్.శివకుమార్, కాలనీ వాసులు బాబూరావు, రవికుమార్, నటరాజ్, మల్లేశ్, శరత్, రవికిరణ్, రాజేందర్, వీరు, లక్ష్మి ప్రసన్న, ప్రియ, హరి, సంజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :. ఆల్ హైదరాబాద్, సికింద్రాబాద్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు. పహల్గాములో టూరిస్టులపై దాడులకు పాల్పడిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. క్యాండిల్స్, కాగడాలు చేతపట్టి నిజాం కాలేజ్ గ్రౌండ్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జమ్ము కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ చేపడుతున్న దుశ్చర్యలను సహించకూడదని అన్నారు. ప్రధాని మోడీ తీవ్రవాదులపై తీసుకునే చర్యలకు యావత్ భారత ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. తీవ్రవాదాన్ని సహించకూడదని ,ఉక్కు పాదంతో అణిచివేయాలని వారు కోరారు. దాడుల్లో చనిపోయిన వారు శాంతి చేకూరాలని వారు ప్రగాఢంగా కోరారు. జంట నగరాలలోని దాదాపు 25 వివిధ వ్యాపార అసోసియేషన్ ల సభ్యులు ఈ మార్చ్ లో పాల్గొన్నారు.

## పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్, సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభం

**అద్భుతమైన వేసవి సెలవుల అనుభవానికి సిద్ధంగా ఉండండి!**

**నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజా, దుబాయ్ నేపథ్యంతో కూడిన అసమానమైన కోలాహలం**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మీ క్యాలెండర్లను మార్క్ చేసుకోండి మరియు నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజాలో మరవురాని అనుభవానికి సిద్ధంగా ఉండండి! పీపుల్స్ ప్లాజా వేదికగా మరవురాని అనుభూతిని అనుభూతిని కలిగించేందుకు సమ్మర్ ఉత్సవ్ మేళా సిద్ధమైంది. సందర్శకులను ఫ్లైట్లో దుబాయ్, మాయా ప్రపంచానికి తీసుకెళ్లే అనేక ఆకర్షణలు మరియు కార్యకలాపాలతో సిద్ధమైంది. ఇక్కడ సందర్శకులు పీపుల్స్ ప్లాజాలో మాక్ ఎయిర్లైన్ ల్యాండింగ్లో ఎక్కవచ్చు. ప్రవేశం తరువాత, సందర్శకులకు ఆకర్షణీయమైన గ్రహాంతరవాసుల ప్రదర్శనను వీక్షించవచ్చు, తరువాత ప్రతిరూప బుర్జ్ ఖలీఫా భవనం యొక్క వాక్-త్రూ ప్రదర్శించబడుతుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిష్టుటర్నల్లో 100 కి పైగా విభిన్న జాతుల చేపలను ప్రదర్శించే మంత్రముగ్ధులను చేసే చేపల సొరంగం, అలాగే అన్ని వయసుల సందర్శకులను ఆహ్లాదపరిచే వినోద సవారీలు మరియు ఆకర్షణల శ్రేణి కూడా ఉంటుంది. ఈ అనుభవాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, నిర్వాహకులు టిక్కెట్ల ధరను సరసమైన రూ. 100, ఇందులో దుబాయ్ ట్రిక్ తో పాటు షాపింగ్ ఎంగేజ్మెంట్ రైట్స్ ఎంజాయ్ చేయవచ్చు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ ఉత్సవ మేళాను సమ్మర్ ఉత్సవ మేళాను ప్రారంభించిన ్రా ్రా కె. చంద్రారెడ్డి ప్రారంభించారు. సాగరతీయులంలో అద్భుతంగా ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ మహిళను



సందర్శకులు ఆహ్లాదంగా గడపవచ్చని ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి రాత్ర 10 గంటల వరకు తెరిచి ఉంటుంది మరియు నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ఈ ఆనందంలో పాల్గొనమని ఆహ్వానిస్తున్నారు. హైదరాబాద్లో దుబాయ్ మాయాజాలాన్ని అనుభవించే ఈ అద్భుతమైన అవకాశాన్ని కోల్పోకండి! సమ్మర్ ఉత్సవ్ మేళా అందరికీ ఆనందం మరియు ఉత్సాహాన్ని కలిగించేలా రూపొందించబడింది. మాతో చేరి మరవురాని జ్ఞాపకాలను సృష్టించుకోవాలని మేము అందరినీ ఆహ్వానిస్తున్నాము అని నిర్వాహకుడు మీర్జా రఫిక్ బేగ్ అన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్



కొంపల్లి, మేజర్న్యూస్: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని శనివారం పేట్ బషీరాబాద్ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఎస్సై మహేశ్వర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఓ యువకుడు గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 25న మద్యాహ్నం 12:00 గం. ల సమయంలో జీడిమెట్లలోని సీఎంఆర్ స్కూల్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఒక యువకుడు తెల్లటి ప్యాంట్, నలువు, తెలువు రంగులు కలిసిన షర్టు వేసుకొని, తనుతో పాటు ఒక నల్లటి కవర్లో మత్తు పదార్ధం కలిగి అనుమానాస్పదంగా కనిపించడంతో గుర్తించిన పోలీసులు ఆ యువకుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 1.350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్వర్రెడ్డి తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



కొంపల్లి, మేజర్న్యూస్: కీర్తి రెడ్డి బాయ్స్ హాస్టల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృ ఎతిచెందినట్లు శనివారం పేట్ బషీరాబాద్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మృఎతుడి వయస్సు సుమారు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని, నలువు రంగు వెంట్రుకలు, తెల్లటి ముఖం, ఓవెల్ షేప్ కలిగి ఉన్నాడని, మెరూన్ కలర్ లైన్స్ తో కూడిన గ్రీన్ కలర్ టీ షర్ట్, నల్లటి ట్రాక్ ప్యాంట్ వేసుకొని ఉన్నట్లు తెలిపారు. ఏదైనా అనారోగ్య కారణాల వలన వ్యక్తి మరణించి ఉంటాడని, ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తు పడితే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు సమాచారం అందించాలని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్ నెంబర్లు: 9490617229, 8712663248, 8712568146 లకు సమాచారం అందించాలని తెలిపారు.

## చింతల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం : కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ





జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్ డివిజన్ ప్రజల అవసరాలకు తగ్గట్టు మౌలిక వత్తులు కల్పిస్తూ, పలు అభివృఎద్ధి పనులు చేపడుతున్నామని, డివిజన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ తెలిపారు. శనివారం 128 చింతల్ డివిజన్ లో గల శ్రీనివాస్ నగర్ కాలనిలో రూ 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచే పనులను కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ గోడ ఎత్తు తక్కువ ఉండటం వలన అల్లరిముకలు గుర్తు తెలియని వ్యక్తులు వల్ల చుట్టుపక్కల ఇల్లు వాళ్ళు ఇబ్బందికి గురవుతున్నారని మా దృఎష్టికి తీసుకొని వస్తే వెంటనే ఈ ప్రతిపాదనలు పంపించి ప్రహరీ గోడ పనులు మంజూరు చేపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, ఎన్ఏసి ఏఈ నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘము అధ్యక్షులు నర్సింగ్ రావు, గోపాల్, శంకర్, స్వప్న, రమణయ్య, పందరి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



భారత పర్యాటకులపై జరిగిన ఉగ్రవాది దాడిని ఖండిస్తూ శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని ఎన్ ఎండీసీ కాలనీలో క్యాండిల్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివా స్,ఉమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు
– (మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

## రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్నవారు ఆన్‌లైన్ దరఖాస్తులను ఈనెల 30వ తేదిలోగా వార్డు కార్యాలయాల్లో సమర్పించాలి

సిటీబ్యూరో,మేజర్న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏస్సీ,ఏస్టీ,బిసి.,మైనార్టీ కార్పొరేషన్లతోపాటు ఈ.బి.సి./ఈడబ్ల్యుఎస్.ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయంకోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఈ పథకంకింద హైదరాబాద్ జిల్లాలో మొత్తం మీ సేవా కేంద్రాలద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్లద్వారా మొత్తం 1,28,763 మంది దరఖాస్తు చేసుకున్నారని,వీటిలో జిహెచ్ఎంసి వార్డు కార్యాలయాల్లో సుమారు 50వేలవరకు దరఖాస్తులు మాత్రమే అందినట్లు హైదరాబాద్ జిల్లా రాజీవ్ యువ వికాసం స్కీమ్ కన్వీనర్,జిల్లా ఏస్సీ కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఏవరైతే మీ సేవా కేంద్రాల్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని,బల్దియా వార్డు-మండల కార్యాలయాల్లో సమర్పించనివారు అవసరమైన పత్రాలతోపాటు ఈనెల 30వ తేదిలోగా జిల్లాలోని అన్ని బల్దియా వార్డు కార్యాలయాల్లో సమర్పించాలని ఆయన కోరారు.